హైదరాబాద్ వార్త



# రేస్‌కు రెడీ

**ఈ మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు**

రేసింగ్ లీగ్ సందర్భంగా పోలీసులు ట్రాఫిక్ విధించారు. పోటీలు జరిగే హుస్సేన్ సాగర్ ప్రాంతంలో ట్రాఫిక్ డైవర్షన్ చేస్తున్నారు. అలాగే ఎన్టీఆర్‌గార్డెన్, ఎన్టీఆర్ ఘాట్, నెక్లెస్‌రోడ్, లుంబినీ పార్కు మూసివేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ఖైరతాబాద్ జంక్షన్ నుంచి ఖైరతాబాద్ ఫ్లైఓవర్, నెక్లెస్‌రోడ్ వైపు అనుమతి ఉండదు. పివివిగ్రహం నుంచి షాదన్‌కాలేజీ, రవీంద్రభారతి వైపు ట్రాఫిక్‌ను మళ్లిస్తారు. అంతేకాకుండా ఖైరతాబాద్ బడా గణేష్ లైన్ నుంచి మింట్‌కాంపౌండ్ , నెక్లెస్‌రోడ్ రోటరీ వైపు ట్రాఫిక్‌ను అనుమతించరు. బడా గణేష వద్ద రాజ్‌దూత్ లైన్ వైపు మళ్లిస్తారు. అలాగే బుద్ధభవన్,నల్లగుట్ట జంక్షన్ నుంచి నెక్లెస్‌రోడ్, ఐమాక్స్ రోటరీ వైపు నోఎంట్రీ, నల్లగుట్ట జంక్షన్ వద్ద రాణిగంజ్, ట్యాంక్‌బండ్‌వైపు మళ్లిస్తారు.

**ఎన్టీఆర్ గార్డెన్ చుట్టూ ఏర్పాట్లు పూర్తి**

**నేటి ఉదయం 10గంటలకు రేస్ ప్రారంభం**

**సాగర్ చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు విధించిన పోలీసులు**

హైదరాబాద్, డిసెంబర్ 9,ప్రభాతవార్త: ఇండియన్ రేసింగ్ పోటీలు రెండోదశ జరిగేందుకు అంతా సిద్ధమైంది. నేటి నుంచి రెండురోజాటు ఈపోటీలు జరగనున్నాయి. శనివారం ఉదయం 10గంటలకు రేసింగ్ లీగ్ ప్రారంభం అవుతుందని లీగ్‌చైర్మన్ అఖిలేష్‌రెడ్డి తెలిపారు. ఈలీగ్‌లో 12కార్లు, 6జట్లు పాల్గొంటాయని, ఈరేస్‌లో కార్లను 24మంది డ్రైవర్లు నడిపించ నున్నారని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి లోపాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. శనివారం పొద్దున 10గంటలకు ప్రాక్టీస్ సెషన్, మధ్యాహ్నం క్వాలిఫై స్ప్రింట్ పోటీలు ఉంటాయన్నారు. ఆదివారం మధ్యాహ్నం ఫైనల్ రేస్ నిర్వహించి ఛాంపియన్‌ను వెంటనే ప్రకటిస్తామని తెలిపారు. గత రేసింగ్‌ల కంటే ఈసారి ప్రేక్షకులు అధికసంఖ్యలో ఉంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. గత నెలలో హైదరాబాద్‌లో జరిగిన లీగ్‌దశంలో విజయవంతం అయ్యిందని ,సమాచారం లోపంవల్ల గందరగోళం ఏర్పడిందని చెప్పారు. దీంతో వీక్షకులకు డబ్బులు వెనక్కి ఇచ్చేశామని అన్నారు. ఈసారి రేసింగ్ విధానాన్న మార్చామని కేవలం ఇండియన్ రేసింగ్ లీగ్ మాత్రమే జరుగుతందని ఆయన స్పష్టత ఇచ్చారు.



దాంతోపాటు రసూల్‌పురా, మినిస్టర్ రోడ్ నుంచి నల్లగుట్ట మీదుగా నెక్లెస్‌రోటరీ వైపు ట్రాఫిక్‌ను అనుమతించరు. నల్లగుట్ట జంక్షన్ వద్ద రాణిగంజ్ వైపు మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ జంక్షన్ నుంచి తెలుగు తల్లి ఫ్లైఓవర్, ట్యాంక్‌బండ్‌వైపు నో ఎంట్రీ, తెలుగు తల్లి ఫ్లైఓవర్, కట్టమైసమ్మ టెంపుల్, లోయర్ ట్యాంక్‌బండ్ వైపు మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ , రవీంద్రభారతి, పబ్లిక్ గార్డెన్స్, బషీర్‌బాగ్ ,లిబర్టీ నుంచి బిఆర్‌కె భవన్, ట్యాంక్‌బండ్ వైపు మళ్లిస్తారు. అలాగే ట్యాంక్‌బండ్,తెలుగు తల్లి నుంచి నెక్లెస్‌రోడ్ రోటరీ వైపు నోఎంట్రీ, తెలుగు తల్లి జంక్షన్ వద్ద ఇక్బాల్‌మినార్, రవీంద్రభారతి జంక్షన్ వైపు డైవర్ట్ చేస్తారు. బిఆర్‌కే భవన్ నుంచి నెక్లెస్‌రోటరీ వైపు రోడ్డు మూసివేయబడుతుంది. తెలుగు తల్లి జంక్షన్‌వదనద ఇక్బాల్ మినార్ రవీంద్రభారతి జంక్షన్ మీదుగాద మళ్లిస్తారు. అలాగే ఇక్బాల్ మినార్ జంక్షన్ నుంచి మింట్ కాంపౌండ్ రోడ్ క్లోజ్ .. ఇక్బాల్ మినార్ జంక్షన్ నుంచి రవీద్రభారతి జంక్షన్‌వైపు ట్రాఫిక్‌ను మళ్లించనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.

## కవితను తక్షణమే అరెస్టు చేయాలి: దళిత సంఘాలు



కవితను అరెస్టు చేయాలని ధర్నా చేస్తున్న దళితులు

సైఫాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త: ఢీల్లీ లిక్కర్ స్కామ్‌లో ప్రమేయం ఉన్న ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆనేక మంది విద్యార్థులు, దళితులు ధర్నా చేపట్టారు. తెలంగాణ విద్యార్థి జెఎసి, తెలంగాణ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో ఆనేక మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెఎసి నాయకుడు జి.అంజీ మాట్లాడుతూ లిక్కర్ స్కామ్ విషయంలో తక్షణమే విచారణ చేపట్టి నిజానిజాలను నిగ్గు తెల్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు కవిత కిరాయి ఇంట్లో నివసించేవారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత వేల కోట్లు సంపాదించారని ఈ డబ్బులు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలను దోచుకుని ఆస్తులు కూడగట్టుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ కవితను అరెస్టు చేయాలని, లేని పక్షంలో ఆమె నివాసాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ



జనప్రియ నగర్‌లో అయ్యప్ప మహాపడిపూజ నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 9, ప్రభాతవార్త: జనప్రియనగర్‌లో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామి మహాపడిపూజను ఘనంగా నిర్వహించారు. స్థానికులు నాగరాజు, సూర్యప్రకాష్, సురేష్ సన పాల ఆదినారాయణ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహపడిపూజను కన్నుల పండుగగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు ఈ పూజలో పాల్గొని భక్తి పరవశాలతో పరవశించి పోయారు. అయ్యప్ప నామ స్మరణంతో ఆప్రాంతం అంతా మారుమ్రోగింది. అనంతరం ఆయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు కొండం శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి శ్యామ్‌సుందర్‌రెడ్డి, రోనంకి జగన్నాధం గురుస్వామి, మురళీ, ఆదిరెడ్డి, సోమేస్, శ్రీనివాస్, చెల్లయ్య గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తరలివెళ్లిన టిఆర్ఎస్ శ్రేణులు



టిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆద్వర్యంలో ర్యాలీ వెళ్తున్న నాయకులు, కార్యకర్తలు

గోషామహల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతున్న మెట్రో సెకండ్‌ఫేస్ ప్రారంభోత్స వానికి గోషామహల్ నియోజకవర్గం టిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆద్వర్యంలో టిఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున్న బయలుదేరివెళ్లారు. భూమి పూజ కోసం బయలుదేరి వెళ్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అప్పాజంక్షన్ వరకు వందలాదిమంది టిఆర్ఎస్ శ్రేణులు బయలు దేరి స్వాగతం పలికారు. మంత్రులు కెటిఆర్,తలసాని ఆదేశాల మేరకుపోలీసు అకాడమీలో జరిగిన మీటింగ్ పాల్గొన్నట్లు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమ కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్‌పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో దేశ ప్రజలకు సేవ చేయనున్నట్లు తెలిపారు. మహిళా నాయకురాలు ప్రియాగుప్త, జాంబాగ్ ప్రధాన కార్యదర్శి జి.నందుకుమార్, టిఆర్ఎస్ నాయకులు, ఉద్యమ నాయకులు అహ్మద్,సురేష్, అజ్జు, రాకేష్, మహేష్, సాయి రాము, దుర్గా, రేఖ, విజయ్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని సిఎంకు ప్రకాశ్‌గౌడ్ వినతి



రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కరించాలని సీఎం కేసీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, డిసెంబర్ 9 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ వినతిపత్రం అందజేశారు. శుక్రవారం తెలంగాణ పోలీసు అకాడమిలో ఏర్పాటు చేసిన సభా వేదికపై ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీతో తెలంగాణను అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపారని, ఇప్పుడు బీఆర్ఎస్‌తో భారతదేశంనే ప్రపంచంలో నెంబర్ వన్‌గా నిలుపడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజమంతా బీఆర్ఎస్‌కు, సీఎం కేసీఆర్‌కు పూర్తి అండగా నిలబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడే వారని, సీఎం కేసీఆర్ చొరవతో ఇప్పుడా సమస్య పూర్తిగా తీరిందన్నారు. వందల కోట్ల రూపాయలతో మౌళిక వసతులు ఆధునీకరించుకున్నామని తెలిపారు. గతంలో పేద ప్రజలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలకు పొజీషన్ చూపించి ఆదుకోవాలని సీఎంను ప్రత్యేకంగా కోరుతున్నామని తెలిపారు. ప్రకాశ్‌గౌడ్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్, బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్, నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల నుంచి భారీ ఎత్తున జన సమీకరణ చేసి పోలీసు అకాడమి వద్ద జరిగిన బహిరంగ సభకు తరలించారు. ప్రకాశ్‌గౌడ్ మాట్లాడినంత సమయం స్థానిక ప్రజలు కేరింతలు కొట్టారు. గండిపేట్ మండలానికి జూనియర్ కళాశాల మంజూరు చేయాలని, మైలార్‌దేవుపల్లి పల్లె చెరువు నుంచి దుర్గా నగర్ చౌరస్తా వరకు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని, కొత్వాల్‌గూడ, గాస్మిగాకూడ, జలాల్ బాబా నగర్, అత్తాపూర్‌లలోని భూ సమస్యలు పరిష్కరించాలని సీఎంను కోరినట్లు ప్రకాశ్‌గౌడ్ వివరించారు.

## అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వాక్

**యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో నిర్వాహణ.. ప్రారంభించిన మాజీ ఛీఫ్ స్పెషల్ సెక్రటరీ అజయ్ మిశ్రా**



వాక్‌ను ప్రారంభిస్తున్న అజయ్‌మిశ్రా, వర్రె వెంకటేశ్వర్లు తదితరులు

హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త: సమాజంలో అవినీతి నిర్మూలన కోసం పనిచేస్తున్న యూత్ ఫర్ యాంటి కరప్షన్ సంస్థ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నెక్లెస్‌రోడ్‌లో అవినీతికి వ్యతిరేకంగా వాక్ నిర్వహించారు. అవినీతిని నిర్మూలిద్దాం.. సమాజాన్ని మారుద్దాం అని వందలాదిమంది విద్యార్థులు యువత నినాదాలు చేస్తూ వాక్ కొనసాగించారు. ఈవాన్‌ను తెలంగాణ మాజీ ఛీఫ్ అడిషనల్ సెక్రటరీ,రెడ్ క్రాస్‌చైర్మన్ అజయ్ మిశ్రా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో అవినీతి క్యాన్సర్‌లా పెరిగిపోతుందని,దానిని నిర్మూలించాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. అవినీతి పెరగడం వల్ల విలువలు తగ్గిపోయి చెడు రాజ్యమేలుతుందన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ పది సంవత్సరాలుగా అవినీతి రహిత సమాజం కోసం వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీమన్నారు. మాజీ ఆర్టీఐ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారుల్లో జవాబుదారీ తనం, పాలకుల్లో పారదర్శకత లేకపోవడం వల్లనే అవినీతి పెరిగిపోయిందన్నారు. అవినీతిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రజలు పౌరులు చట్టాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి, మీడియా ఇంచార్జ్ జయరాం, యాక్ బృందం కానుగంటి రాజు, కొన్నే దేవందర్, రమేష్‌బాబుర, గంగాధర్, ప్రతిభా లక్ష్మీ, మారియా ఆంతోని, శివనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో 12 లక్షల రూపాయల విలువ గల చైనా మాంజా, పతంగులు స్వాధీనం

చార్మినార్,డిసెంబరు 9 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో నిబంధనలకు విరుద్ధంగా నిషేధం ఉన్న చైనా మాంజాలు, (దారాలు),పతంగులు విక్రయిస్తున్న ఓ వ్యాపారి గోదాంపై సౌత్ జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు,రెయిన్‌బజార్ పోలీసులు కలిసి దాడి జరిపారు.గోదాం నుంచి దాదాపు 12 లక్షల రూపాయలు విలువ గల చైనా మాంజాలు,పతంగులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. మలక్‌పేట్‌కు చెందిన భగవాన్ దాస్ బజాజ్ (45) చార్మినార్ సమీపంలోని గుల్జారా హౌస్‌లో పతంగుల విక్రయించే బజాజ్ పతంగుల దుకాణం ఉంది. కాగా నిబంధనలకు విర్దుదంగా నిషేధించ బడిన చైనా మాం జా, పతంగులను రెయిన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌకా మెల్లా ప్రాంతంలోని గోదాంలో నిల్వ ఉంచాడు.సమాచారం అందుకున్న పోలీసులు గోదాంపై దాడి జరిపి దాదాపు 12 లక్షల రూపాయల విలుగ గల చైనా మాంజా,పతంగులను స్వాధీనం చేసుకున్నారు. పతంగుల వ్యాపారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును రెయిన్ బజార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటి హిమజ

## వ్యవసాయరంగంలో నెల కొన్న సమస్యల పరిష్కారం దిశగా పరిశోధనలు సాగాలి

**వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్**



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న విసి ప్రొ. రవీందర్ యాదవ్, ప్రొ. లింబాద్రి

తార్నాక, డిసెంబర్ 9 ప్రభాతవార్త: వ్యవసాయరంగంలో నెల కొన్న సమస్యలను పరిష్కారించే దిశగా పరిశోధనలు సాగాలని ఓ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ విద్యార్థులకు పిలుపు నిచ్చారు. భారత వ్యవసాయరంగ అవలోకనం.. అవకాశాలు అనే అంశంపై ప్రొఫెసర్ ప్రకాశ్ ఎస్. కాంబ్లేతో ఒయూ ఆర్థిక శాస్త్ర విభాగం ఏర్పాటు చేసిన జాతీయ సదస్సుకు ఆయన విశేష అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు తాము ఎంచుకున్న అంశాలపై మొక్కుబడిగా కాకుండా లోతుగా పరిశోధనలు జరుపాలని సూచించారు. వ్యవసాయరంగంపైనా పరిశోధనలు జరుగాలన్నారు. కాలేశ్వర్వం సహా పెద్ద ఎత్తున అందుబాటులోకి వచ్చిన నీటిపారుదల ప్రాజెక్టుల ద్వార వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులపై విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. రైతు బంధు, రైతు భీమా లాంటి పథకాలు రైతులకు మేలు చేస్తున్నాయని ఉన్నత విద్యా మందలి చైర్మన్ ప్రొ. లింబాద్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెన్ డీన్ ప్రొ. కె. నరేందర్, ప్రిన్సిల్ ప్రొ. సి.గణేష్, మాజీ ఉప సంచాలకులు ప్రొ. ఉషాకిరణ్, ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి ప్రొ. నారాయణ, ప్రొ. ఐ.డైసీ డా.కప్పా కొండల్‌తో పాటు పరిశోధక విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



కార్ రేస్ సందర్భంగా నెక్లెస్ రోడ్డు మూసివేయడంతో ఖైరతాబాద్‌లో ట్రాఫిక్ జామైన దృశ్యం

## కాల్పుల ఘటనలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డ గోల్డ్‌షాప్ నిర్వాహకులు

**శస్త్రసచికిత్సతో ప్రాణాలు కాపాడిన వైద్యులు**



చికిత్స అనంతరం వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు

ఎల్.బి.నగర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన స్నేహపురికాలనీ గోల్డ్‌షాప్ కాల్పుల ఘటనలో గాయపడిన వారిని నాగోల్ సుప్రజ చికిత్స పొంది ప్రమాదం నుంచి బయటపడ్డారు. దుండగులు జరిపిన సంఘటనలో గాయపడిన కళ్యాణ్, సుఖ్‌రామ్ పూర్తిగా కోల్పోవడంతో శుక్రవారం వారిని డిశ్చార్జి చేశారు. ఈ సందర్భంగా సుప్రజా ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సుప్రజ హాస్పిటల్ ఎండి శిగా విజయ్‌కుమార్‌గౌడ్, చీఫ్ రేడియాలజిస్ట్ డాక్టర్ మౌనిక, డాక్టర్ ప్రీతం, జనరల్‌సర్జన్ డాక్టర్ సందీప్, చీఫ్‌ఇన్సెంటివీటి క్రిటికల్‌కేర్ ఫిజీషియన్ డాక్టర్ మహేష్ మాట్లాడుతూ కాల్పులలో గాయపడ్డ కళ్యాణ్‌కి బుల్లెట్ గాయం దవడ భాగంలో ప్రవేశించి దవడ ఎముకలు కండరాలు దెబ్బతిన్నాయన్నారు. సుఖ్‌రామ్‌కి బుల్లెట్టు వెన్ను, ఊపిరితిత్తుల మధ్య భాగంలో కండరాలలో ఇరుకినట్లు గుర్తించామన్నారు. తొడ భాగంలోకి దూసుకెళ్లిన బుల్లెట్‌ను సిటీ, ఎక్సరే స్కాన్ ద్వారా గుర్తించామన్నారు. దవడ కండరాల గాయానికి అత్యవసర శస్త్రచికిత్స ద్వారా రక్తనాళాల్లో, కణజాలు దెబ్బతినకుండా నిరోధించామన్నారు. సుఖ్‌రామ్ పేషెంట్‌కి బుల్లెట్ వెన్నుముక, ఊపిరితిత్తుల మధ్య భాగంలో ఇరికిన బుల్లెట్‌ను శస్త్రచికిత్స ద్వారా తొలగించామ న్నారు. తక్కువ సమయంలో అతికిష్టమైన శస్త్రచికిత్స నిర్వహించి రోగుల ప్రాణాలు కాపాడమని తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ సిబ్బంది రక్తదానం చేసి తమకు సహకరించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సీఈవో చిరంజీవి, జిఎం. సతీష్. పబ్లిక్ రిలేషన్ జిఎం. లోకేష్, విక్రమ్, ప్రభాకర్, రాజేష్, శ్రీనివాస్, ఎంఒడి. మహమ్మద్, సరిత, జగన్, నాగరాజు పాల్గొన్నారు.

## ఐఆర్‌డిఏ డ్రాఫ్ట్‌ను ఉపసంహరించుకోవాలి



పలు రాష్ట్రాల నుండి ధర్నాలో పాల్గొన్న ఎల్ఐసీ ఏజెంట్లు

ధర్నాచౌక్, డిసెంబర్ 9, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ రెగ్యులేషన్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏ) డ్రాఫ్ట్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్సీ ఏ.నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఎల్ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీఏఓఐ) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి నర్సిరెడ్డి మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థను అగ్రభాగాన నిలబెట్టటంలో ఎల్ఐసీ ఏజెంట్లది కీలక పాత్ర అని గుర్తు చేశారు. ఇలాంటి వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు సంస్థను ధారాదత్తం చేస్తోందని ఆరోపించారు. ఐఆర్‌డిఏ డ్రాఫ్ట్‌ను వెనక్కుతీసుకునేవరకు దేశవ్యాప్తంగా ఎల్ఐసీ ఏజెంట్లు పెద్ద ఎత్తున ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎల్ఐసీఏఓఐ ప్రధాన కార్యదర్శి పి.జి.దిలీప్ మాట్లాడుతూ 2003లో ట్రేడ్ యూనియన్ యాక్ట్ ప్రకారం ఎల్ఐసీఏఓఐ ఆవిర్భవించిందని, ఆనాటి నుండి ఏజెంట్ల సంక్షేమం కోసం పాటుపడుతూ అనేక పోరాటాలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం తెచ్చిన ఐఆర్‌డిఏ డ్రాఫ్ట్ వల్ల ఎల్ఐసీ ఏజెంట్ల మనుగడకే ప్రమాద మని, అంతే కాకుండా ఎల్ఐసీ వ్యవస్థ కనుమరుగ య్యే పరి స్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సౌత్ జోన్ అధ్యక్షులు ఎల్.మంజునాథ్, ప్రధాన కార్యదర్శి పి.ఎల్.నర్సింహారావులు మాట్లాడుతూ భీమా సుగం పేరుతో ఎల్ఐసీని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని, దీనివల్ల లక్షలాది మంది ఏజెంట్లు ఉపాధిని కోల్పోయి నిరుద్యోగులుగా మారే ప్రమాదం ఉందన్నారు. ఎల్ఐసీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు కమీషన్లు పెంచకపోగా తగ్గించే చర్యలు చేపట్టటం దుర్మార్గమని, ఐఆర్‌డిఏ డ్రాఫ్ట్‌ను ఉపసంహరించుకునే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 19 రాష్ట్రాల నుండి తరలి వచ్చిన వేలాదిమంది ఎల్ఐసీ ఏజెంట్లు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

అల్వాల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త: ప్రేమ విషయంలో తల్లిదండ్రులు మందలించారనే కారణంతో ఇంటర్ చదువుతున్న యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అల్వాల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ భాస్కర్ తెలిపిన వివరాలు ప్రకారం మచ్చబొల్లారం సాయిరెడ్డి కాలనీలో పెయింటర్ వెంకటేశ్వర్లు కుటుంబంతో నివాసం ఉంటు న్నాడు. ఇతనికి ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వెంకట సత్యనారాయణ(17) కుమారుడు ఉన్నాడు. స్థానికంగా నివాసం ఉంటున్న ఓ యువతిని ఇతను ప్రేమించాడు. చదువుపై దృష్టి సారించాలని బాధితుడిని కుటుంబ సభ్యులు మందలించారు. మనస్తాపానికి గురైన సత్యనారాయణ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## క్రిస్మస్ వేడుకలకు ఏర్పాట్లు

ఖైరతాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త: ఖైరతాబాద్‌లోని బస్తీల, కాలనీలలో అక్కడక్కడా ఉన్నటువంటి క్రిస్మస్ పేద కుటుంబాలకు అతిత్వరలో క్రిస్మస్ కిట్స్‌ని అందించేందుకు ఇటు అధికారులు అటు ప్రజాప్రతినిధులు అంతా సిద్ధమయ్యారు. ఇప్పటికే కెసిఆర్ ఆదేశానుసారం పేద కుటుంబాలకు క్రిస్మస్ కిట్స్‌ను అందించాలని ఆదేశించారు. ఈ మేరకు మంత్రి తలసాని సైతం అధికారులను, మరోవైపు ప్రజాప్రతినిధులను సిద్ధం చేశారు. గతంలో కన్నా మరింత మెరుగైన కిట్స్‌ను క్రిస్మస్ కుటుంబాల వారికి వీరిలో పేదలకు అందించనున్నారు. అవసరమైన ప్రాంతాలలో వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## ఘనంగా సెమీ క్రిస్మస్



**అల్వాల్..** అల్వాల్‌లో క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. లెమన్స్ ఈవెంజిలికల్ ఫెలోషిప్ అల్వాల్ బ్రాంచ్ టీజేఏసీ మేడ్చెల్ జిల్లా అధ్యక్షుడు నాగమయ్య అద్వర్యంలో ఓల్డ్‌అల్వాల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిధులుగా టీజేఏసీ రాష్ట్ర చైర్మన్ పురుషోత్తం రాష్ట్ర నాయకులు వేణు ఆర్వీ శ్రీనివాస్ మీనయ్యలు హాజరయ్యారు. ఫాస్టర్ ప్రసాదరావు ఆద్వర్యంలో క్రిస్టియన్ సోదరులు ప్రత్యేక ప్రార్ధనలులో పాలుపంచుకున్నారు.

## మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : కొంతం దీపిక



మారేడ్‌పల్లిలో దత్తసాయిని ఊరేగిస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్, డిసెంబర్ 9 ప్రభాతవార్త: మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజిస్తే కోరుకున్న కోరిక్లు నెరవేరుతాయని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. సుబ్రమణ్య షష్టి, దత్తాత్రేయ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రాత్రి మారేడ్‌పల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయం నుంచి పుర వీధుల్లో నిర్వహించిన రథయాత్ర ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహన అధికారి సుధాకర్, చైర్మన్ సంతోష్ యాదవ్, ప్రతినిధులు చొల్లేటి రమేశ్, వేణుగోపాల్ చారి నరిసింహ్మా, పద్మజా, కొంతం నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన వృద్ధురాలు



బేగంపేట డిసెంబరు 9,ప్రభాతవార్త : తన ఇంట్లో జరగనున్న (పెళ్లి) శుభకార్యాని కి వచ్చిన తన తల్లి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో ఆందోళణకు గురైన కుమారుడు ఆమె ఆచూకి కోసం బేగంపేట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసాడు. అతని ఫిర్యాదుపై పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసారు.వివరాలిలా ఉన్నాయి.బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ లోని లక్ష్మీ నివాస్‌లో తాతా వెంకటేశ్వర్లు అనే వ్యాపారి గడచిన 17సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడు. ఈ నెల 9వ తేదీన అతని కుమారుని వివాహం ఉండటంతో అతని సోదరుని భార్య పద్మతో కలిసి ఆయన తల్లి ఆదెమ్మ (74) శ్యాంలాల్‌కు వచ్చింది. ఒంటి గంట సమయంలో వారంతా భోజనం చేస్తుండగా ఆదెమ్మ ఇంటి నుంచి బయటకు వెళ్లి,తిరిగి ఇంటికి చేరలేదు.ఆమె గడచిన 5సంవత్సరాలుగా జ్ఞాపక శక్తి లోపంతో బాధపడుతుందని,ఇంటి నుంచి ఆమె బయటకు వెళ్లిన సమయంలో లైట్ గ్రీన్ కలర్ చీరె, పీచ్ కలర్ జాకెట్ ధరించి ఉందని,ఎత్తు 5.2అడుగులు ఉంటుందని, తెలుగు మాట్లాడుతుందని, ఆదెమ్మ ఆచూకి తెలిసిన వారు బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని సబ్ ఇన్స్‌పెక్టర్ కోర్వ గంగాధర్ తెలియజేసారు.

## కార్యకర్తలే పార్టీకి కొండంత అండ



కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రామచంద్రారెడ్డి, మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త: వచ్చే అన్ని ఎన్నికల్లో విజయం సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి, హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ గడ్డం మహాలక్ష్మీరామన్‌గౌడ్ పిలుపునిచ్చారు. కార్యకర్తలు లేనిదే పార్టీ లేదని, పార్టీకి కార్యకర్తలు వెన్నుఎముక లాంటివారని స్పష్టం చేశారు. ఈ మేరుకు డివిజన్‌లో 6, 7 బూత్ కమిటీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుజరాత్‌లో 7వ సారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధించిందని, దీన్ని స్పూర్తిగా తీసుకొని కార్యకర్తలు పనిచేయాలని కోరారు. 6వ బూత్ కమిటి అధ్యక్షుడు జయకుమార్, 7వ బూత్ కమిటి అధ్యక్షుడు సోను కమిటి సభ్యులను ముఖ్యఅతిధులకు పరి చయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయ కులు నర్సింగ్‌ముదిరాజ్, నర్సింగ్‌గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### రేషన్ డీలర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

చిక్కడపల్లి, డిసెంబరు 9 ప్రభాతవార్త: సర్కిల్-6 రేషన్ డీలర్స్ అసోసియేషన్ (అంబర్‌పేట) నూతనకార్యవర్గాన్ని ఎన్నుకుంది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులందరు సర్కిల్-6 ఏఎస్‌ఓ దీప్తిని కలిశారు.

## మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలి



మత్స్యశాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మెహిదీపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త : మత్స్యకారుల సమస్యలను పరిష్కరించడంలో మత్స్యశాఖ ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే మత్స్యకార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యశాఖలో పెండింగ్‌లో ఉన్న మత్స్యకారుల ఇన్సూరెన్స్, ఎక్స్‌గ్రేషియోలను వెంనే విడుదల చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం మాసబ్‌ట్యాంక్‌లోని మత్స్యశాఖ కమీషనర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా గోరెంకల నర్సింహ్మా మాట్లాడుతూ...2014వ సంవత్సరం నుండి ప్రమాదంలో చనిపోయిన,తీవ్రంగా గాయపడిన మత్స్య కారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎక్స్‌గ్రేషియ, ఇన్సూరెన్స్ సంస్థల నుండి ఎలాంటి ఆర్థిక సహాయం అందక మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మత్స్యశాఖ కమీషనర్ లచ్చిరాంబుక్యాకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ముఠా విజయ్, రాష్ట్ర నాయకులు ముఠా దశరథ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పూలగాజుల జంగయ్య, ఆరుట్ల సొసైటీ అధ్యక్షులు తవిటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి గుడ్డిమల్ల గిరిప్రసాద్, మత్స్యకార్మికుల బాధిత కుటుంబాలు జిలమోని వెంకటేష్, ముత్తమ్మ, రాములమ్మ, గొట్టం శ్రీనివాస్‌లు ఉన్నారు.

## మానవ హక్కుల అమలు కోసం కృషి చేయాలి

సైఫాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త: దేశంలో రాష్ట్రంలో మానవ హుక్కులు అమలు జరగడం లేదని, ఉల్లంఘన మాత్రమే జరుగుతున్నదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ ఆరోపించారు. మానవ హక్కుల అమలు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతర్‌జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నిజాం కళాశాలలో తెలంగాణ మేధావుల ఫోరం, నిజాం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిటి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవంలో ఆయన ప్రసంగించారు. కులం, మతం, జాతులు సంబంధం లేకుండా ఎంతో మంది ప్రముఖులు ఈ దేశంలో ఎన్నో గ్రంథాలు రాయడం జరిగిందన్నారు. అన్ని రంగాలలో కల్తీ పెరిగినట్లుగా మానవ హక్కుల ఉల్లంఘనలో అన్ని రంగాలలో కొనసాగుతున్నదని చెప్పారు. ప్రపంచంలో ప్రముఖులు చేసిన త్యాగాల వల్లనే అంతర్‌జాతీయ మానవ హక్కుల దినోత్సవం వచ్చిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నల్సార్ యూనియర్శిటి వైస్-చాన్సలర్ వి.బాలకృష్ణారెడ్డి, నిజాం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బీమా భూక్యా, పిజి, న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డా.అనురాధగుమ్మడి, తెలంగాణ మేధావుల ఫోరం అధ్యక్షుడు డా.రాజ్‌నారాయణ్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనాలి

### సిఈఓ మధుకర్ నాయక్



బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో ఖోఖో పోటీలను ప్రారంభిస్తున్న కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ తదితరులు

కంటోన్మెంట్,డిసెంబర్ 9 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో ప్రతిభకనబర్చి జాతీయ, అంతర్జాతీయ క్రీడారంగాల్లో రాణించాలని కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ తెలిపారు. కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, అరిగె రామస్వామి ట్రస్ట్ చైర్మన్ అరిగె మధుసూదన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కంటోన్మెంట్ బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుకర్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలన్నారు. క్రీడల వల్ల శారీరక, ఆరోగ్యం చేకూరుతుందన్నారు. ఈ పోటీల్లో తెలంగాణలోని ఉమ్మడి 10 జిల్లాల నుంచి 360 మంది బాలబాలికలు పాల్గొనడం అభినీయమన్నారు. మూడు రోజుల పాటు జరిగే క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా అన్ని వసతులతో పాటు భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వెటరన్ అంతర్జాతీయ క్రీడాకారుడు మర్రి లక్ష్మారెడ్డి, బిజెపి నేత మల్లికార్జున్, బాణుక మల్లికార్జున్, ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి కృష్ణమూర్తి గౌడ్, జిల్లా కార్యదర్శి పోచప్ప, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది



ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ మెట్రో శంకుస్థాపన ర్యాలీగా తరలివెళుతున్న ఎర్రగడ్డ టిఆర్ఎస్ నాయకులు

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 9, ప్రభాతవార్త: పట్టణాభివృద్ది లో అగ్రగామిగా నిలుస్తూ ప్రజలకు సదుపాయాలను కల్పించడంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎర్రగడ్డ టిఆర్ఎస్ అధ్యక్షులు డి.సంజీవ అన్నారు. శుక్రవారం ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ మెట్రో ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి జూబ్లీ హిల్స్ శాసన సభ్యులు హైదాబాద్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు మాగంటిగోపినాథ్ ఆదేశాల మేరకు పెద్దఎత్తున నియోజకవర్గంలోని ఎర్రగడ్డ డివిజన్ నుంచి డి.సంజీవ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా బైక్‌లతో వెళ్ళారు. తెలంగాణ ప్రజలకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించడంతో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు.

## భగవద్గీత పుస్తకా పంపిణి



భగవద్గీత పుస్తకాలను పంపిణి చేసిన బిజెపి నాయకులు డి.గోపాల్‌జీ,ఎం.కృష్ణగుప్తలు

బేగంబజార్, డిసెంబర్ 9ప్రభాతవార్త: గుజరాత్‌లో వరుసగా 7వసారి బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా బిజెపిరాష్ట్ర కార్యాలయ ఇన్‌చార్జ్ డి.గోపాల్‌జీ, కిసాన్‌మోర్చ కార్యదర్శి ఎం.కృష్ణగుప్తలు బిజెపి నాయకులకు భగవద్గీత పుస్తకాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉమాశంకర్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా మార్చడం పట్ల ఆహ్వానం పలికిన సమైక్యాంధ్ర పార్టీ



సమావేశంలో మాట్లాడుతున్న కుమార్‌చౌదరియాదవ్

సైఫాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్)కి వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమంలో పెద్ద ఎత్తున ఉద్యమించి పోరాడిన సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ నేడు టిఆర్ఎస్ పార్టీని భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)గా మార్చడాన్ని స్వాగతించింది. మిఠాయిలు పంపిణి చేసింది. శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి పార్టీ జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్‌చౌదరియాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దేశ రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమన్నారు.బిఆర్ఎస్ స్థాపించిన వేళ రెండు తెలుగు రాష్ట్రాల విభజన హామీలపై కెసిఆర్ కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి చేసి హామీలు అమలు అయ్యేవిధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కెసిఆర్ ముందుకు వచ్చి విభజన హామీలపై ముందుగా ఉద్యమం చేపడితే తాము పార్టీ తరపు న సంపూర్ణంగా మద్దతు ఇస్తామని ప్రకటించారు. అవసరమైతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమావేశాలు పెట్టి పూర్తిగా సహకరిస్తామన్నారు. తెలంగాణ అనే పదంలోనే తెలుగు అని ఉందని, తెలుగు అనగా తెలుగు ప్రజలని అర్థమన్నారు. కెసిఆర్ ముందుగా తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృషి సారించి పరిష్కార దిశగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేవంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీశైలంయాదవ్, కార్యదర్శి ఎస్.ఐలయ్య, సంయుక్త కార్యదర్శి అర్జున్, నాయకుడు విక్రమ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 14 నుంచి ధనుర్మాస వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు

చిక్కడపల్లి, డిసెంబరు 9 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాస వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను 14వ తేదీ నుంచి 2023 జనవరి 14వ తేదీ వరకు అంగరంగ వైభవోపేతంగా నిర్వహించబోతున్నట్లు ఆలయం వ్యవస్థాపక వంశీయుడు స్వర్గీయ జి.రాజేంద్రనాథ్ గౌడ్ కుమారుడు బి.శ్రీనాథ్‌గౌడ్, ఈవో కె.రామాంజనేయులు వివరించారు. 16న ధనుర్మాస ఉత్సవం ప్రారంభమవుతుందని, 28 నుంచి 2023 జనవరి 1 వరకు పహల్‌పత్తు ఉత్సవాల సందర్భంగా ఐదు రోజుల పాటు సాయంత్రం ఆరు గంటలకు దేవాలయం ద్వారబంధనం ఉంటుందని, 2న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి భక్తులకు వైకుంఠ ద్వారదర్శనం ఉంటుందన్నారు. 2 నుంచి 6 వరకు రాపత్తు ఉత్సవాలు, 6న రాత్రి ఏడు గంటలకు నమ్మాళ్వార్ పరమ పదోత్సవం ఉంటుందన్నారు. 11న ఉదయం ఐదున్నర గంటలకు కుడారై ఉత్సవం ఉంటుందని, 14న భోగి పండుగ సందర్భంగా రాత్రి ఏడు గంటలకు గోదా సమేత రంగనాథస్వామి వారి కల్యాణం ఉంటుందని, 15న మకర సంక్రమణ పర్వదినోత్సవం సందర్భంగా ఉత్తరాయ పుణ్యకాలం ఉంటుందన్నారు. 16న కనుమ పండుగ సందర్భంగా ఉదయం 11 గంటలకు గోదాఅమ్మవారి కరినోము ఉత్సవాలుంటాయని అన్నారు.

## సంగీత శిక్షణ తరగతులకు దరఖాస్తులు

చిక్కడపల్లి, డిసెంబరు 9 ప్రభాతవార్త: సంగీత శిక్షణ తరగతులను శ్రీసాయిశృతి సంగీత అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నట్లు అకాడమి డైరెక్టర్ వసుధామూర్తి వివరించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ లో తరగతులుంటాయని, ఇందుకోసం ఆసక్తిగల వారు దరఖాస్తులు చేసుకోవచ్చని, ప్రతినోట అన్నమయ్య అనే శీర్శికతో ప్రతి వారం ఒక కొత్త కీర్తన నేర్పిస్తూ 2015లో ప్రారంభించి ఇప్పటివరకు ఎంతో మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కూచిపూడి నృత్యం, కర్ణాటక శాస్త్రీయ సంగీతం(గాత్రం)లో శిక్షణ ఇస్తామని అన్నారు. డిసెంబర్ నెలలో 10, 17,24, 31 తేదీల్లో అన్నమయ్య. రామ్‌దాసు కీర్తనలు,భజన్‌లు, తదితర ఆధ్యాత్మిక గేయాలు, ఇతర భక్తిగీతాలు(సాంప్రదాయ భక్తిగీతాలు), వీటితో పాటు సంప్రదాయ పెళ్లిపాటలు, మంగళహారతులువంటి వాటిలో తరగతులు కూడా ఉంటాయన్నారు.

# సోనియాగాంధీ త్యాగం మరువలేనిది





సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో భాగంగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సత్యంశ్రీరంగం, పండ్లు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్న రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి చైర్మన్ జి.నిరంజన్,కాంగ్రెస్ నాయకులు





మూసాబౌలి వద్ద నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కె.వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు, సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

**ఘనంగా సోనియాగాంధీ జన్మదినం**

**మెహిదీపట్నం..** కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఏ-బ్లాక్ అధ్యక్షులు కూరాకుల కృష్ణ ఆధ్వర్యంలో దర్బార్‌మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూరాకుల కృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే నేడు రాష్ట్రం రాంబందులపాలైందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియాగాంధీకే దక్కుతుందన్నారు. ప్రత్యేక పూజల్లో స్థానిక నాయకులు రవీందర్, గిరి, రామ్‌కుమార్, గోవర్ధన్‌రెడ్డి, రఘు తదితరులున్నారు.

**రక్తదాన శిబిరం..**

**కెపిహెచ్‌బి కాలనీ..** ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినాన్ని పురష్కరించుకుని బోయిన్‌పల్లిలో గల మహాత్మాగాంధీ ఐడియాలజీలో శుక్రవారం కాంగ్రెస్ నేతలు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకటపల్లి నాయకులు ఏబ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్, ఓబీసీ చైర్మన్ తూము సంతోష్ పటేల్, సీనియర్ నేతలు బందీగా బాలనర్సింహా, సత్యంయాదవ్, చెన్నయ్య, బాలానగర్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఆకుల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**సోనియాగాంధీ త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం : డా.సత్యంశ్రీరంగం**

**కెపిహెచ్‌బి కాలనీ..** సోనియాగాంధీ త్యాగం ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని టిపిసిసి నాయకులు డాక్టర్ సత్యంశ్రీరంగం పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ వివేక్‌నగర్‌లో ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో టిపిసిసి డా.సత్యంశ్రీరంగం చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్ళు, బిస్కెట్ ప్యాకెట్లు పంపణీ చేశారు. బోయిన్‌పల్లిలోని గాందీ ఐడియాలజీ సెంటర్‌లో మెగా రక్తదాన శిబిరంలో టిపిసిసి సభ్యులు డా.సత్యం శ్రీరంగం రక్తదానం చేశారు. ఈ సందర్కభంగా టిపిసిసి అధ్యక్షులు మల్కాజగిరి పార్లమెంట్ సభ్యులు రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని సత్యంశ్రీరంగం తీసుకున్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సోనియాగాంధీ 60 ఏళ్ళ తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించి ఆమె పుట్టినరోజున రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిన సోనియా గాంధీ తెలంగాణ దేవత అని, కెసిఆర్ వల్ల తెలంగాణ రాలేదని సోనియాగాంధీ త్యాగ ఫలితమే తెలంగాణ అని అన్నారు. ఆమె యొక్క త్యాగం, సేవలు మరిచిపోలేమని గుర్తు చేశారు. యువత, నిరుద్యోగుల బలిదానాలకు ముగింపు పలకాలని ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన గొప్ప మానవతావాది సోనియాగాంధీ అని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలనీ సత్యం శ్రీరంగం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూము వేణు, కృష్ణరాజ్‌పుత్, జహంగీర్, కృష్ణచైతన్య, ఉపాధ్యాయురాలు తులసి, ప్రత్యూష, శారద, షాబా తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపుతాం : శీలం**

**బేగంపేట..** ఇటీవల జరిగిన హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపిందని, టీపీసీసీ కార్యదర్శి శీలం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ 68వ జన్మదినం సందర్భంగా ప్యారడైజ్ వద్ద శీలం ఆధ్వర్యంలో జన్మదిన వేడు కలు ఘనంగా నిర్వహించారు.కేక్ కటచేసి స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా శీలం ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్రంలో భాజపా ప్రభుత్వం, రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు మోసపు మాటలు చెప్పి గద్దె నెక్కాయని,ప్రజల సొమ్ము దోచుకుంటూ వారిని మోసం చేస్తున్నా యన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ది జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ శ్రేణులు గంగాధర్ గుప్తా,తాళ్ల శ్రీనివాస్ గౌడ్, మహేష్, ఎం.ఆర్.శ్రీనివాస్, సురేష్, శివకుమార్, అబ్దుల్‌కరీం, నజీర్(అడ్డు), శైలేష్‌గౌడ్, అశోక్‌చారి, ఎలీషా తదితరులు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ ప్యారడైజ్ వద్ద సోనియాగాంధీ జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ శీలం ప్రభాకర్

**చార్మినార్ వద్ద పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు**

**చార్మినార్..** కాంగ్రెస్ అధినేత్రి ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 76వ జన్మ దినం సందర్భంగా శుక్రవారం చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి చైర్మన్ జి.నిరంజన్ ఆధ్వర్యంలో పేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో టిపిసిసి కార్యదర్శి జి.కనన్యాలాల్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి రాజేష్ కుమార్ (రాహుల్), దినేష్, మూసాకాశిం, ఓంప్రకాష్ శర్మ, నర్సింహా గౌడ్, టి.చందు, అస్కర్ అలీబేగ్, శ్రీనివాస్,డేనిష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

**మూసాబౌలి వద్ద రక్తదాన శిబిరం**

**చార్మినార్..** కాంగ్రెస్ అధినేత్రి ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 76వ జన్మ దినం సందర్భంగా శుక్రవారం చార్మినార్ నియోజకవర్గం మూసాబౌలి వద్ద హైదరాబాద్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కె.వెంకటేష్,హైదరాబాద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.రోహిత్, ఉపాధ్యక్షులు అస్త్రాం,షరీఫ్,కాంగ్రెస్ నాయకులు తిరుపతి చంద్రశేఖర్, పలువురు పాల్గొన్నారు.

## సురభి అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త: సురబి ఇంటర్నేషనల్ మ్యూజిక్,డాన్స్ అవార్డు ఫెస్టివల్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సురభి అకాడమీ ఆఫ్ ఫెర్ఫార్మింగ్ డైరెక్టర్ ప్రముఖ నర్తకి డాక్టర్ సురభి లక్ష్మీశారద తెలిపారు. డిసెంబర్ 29,30 తేదీల్లో ఓయూ క్యాంపస్ రోడ్‌లోని ఆంధ్రమహిళాసభ (ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఫర్ ఉమెన్)లో ఫెస్టివల్ జరుగుతుందన్నారు. శాస్త్రీయ జానపద, నృత్యరూపకాలు, సోలో/గ్రూప్, ఫ్యూజన్, సెమిక్లాసికల్ అంశా ల్లో ప్రదర్శనలు ఉంటాయన్నారు. అలాగే సంగీత విభాగంలో ఇనిస్టుమెంటల్, క్లాసికల్, డివోషనల్, లైట్, ఫోక్, పేట్రి యాటిక్, గ్రూప్, సోలో కరాటే అంశాల్లో ప్రదర్శనలు ఉంటా యన్నారు. డ్రామా లేటరేచర్, శిల్పం, లాయర్స్ , డాక్టర్, మీడియా, టీచర్స్ ,మహిళలు పిల్లలకు ప్రభిభా అవార్డులు ప్రధానం చేయాలని నిర్ణయించినట్లు ఆమె పేర్కొన్నారు. ఆసక్తిగల వారు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

## కళాకారులను ప్రోత్సహించేందుకే ఎగ్జిబిషన్

ధర్నాచౌక్, డిసెంబర్ 9, ప్రభాతవార్త: కళాకారులను ప్రోత్సహించేందుకే గోల్కొండ హ్యాండీక్రాఫ్ట్, హ్యాండ్లూమ్స్ ఎగ్జిబిషన్ ప్రధాన ఉద్దేశమని తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ అధ్యక్షులు బొల్లం సంపత్‌కుమార్ గుప్తా, కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి డాక్టర్ బుద్ధ ప్రకాష్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గోల్కొండ హ్యాండీక్రాఫ్ట్ మరియు హ్యాండ్లూమ్స్ ఎగ్జిబిషన్ వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నామని, దేశంలోని పలు రాష్ట్రాల నుండి కళాకారులు తాము తయారు చేసిన వస్తువులను ఇక్కడ ప్రదర్శిస్తున్నారని తెలిపారు. తయారీదారుల నుండి నేరుగా వినయోగదారునికి చేరేందుకు ఇదొక మంచి వేదిక అని, దీని ద్వారా కొలుగోలు దారులకు కూడా తక్కువ ధరలకే నాణ్యమైన వస్తువులు లభిస్తాయని పేర్కొన్నారు. ఈనెల 9 నుండి 18 వరకు కొనసాగే ఈ ప్రదర్శనలో 150 మంది హస్తకళాకారులు పాల్గొంటున్నారని, ఈ ఎగ్జిబిషన్‌లో తెలంగాణ హస్తకళలు, చేనేత వస్త్రాలతో పాటు ఇతర ప్రాంతాల కళాకారులు వారి వారి వస్తువులను వినియోగదారులకు స్వయంగా విక్రయించుకునే అవకాశం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల చింతల, జూట్ బోర్డు నేషనల్ రీజనల్ ఇన్‌చార్జి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి లోపాలు.. ప్రజల పాలిట శాపాలు

### టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా



సమావేశంలో మాట్లాడుతున్న పి.సాయిబాబా

ధర్నాచౌక్, డిసెంబర్ 9, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం 2020లో తెచ్చిన ధరణి పోర్టల్ లో ఉన్న లోపాలు సామాన్య ప్రజల పాలిట శాపాలుగా మారాయని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఘాటుగా విమర్శించారు. శుక్రవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ నగర కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూసమస్యల సత్వర పరిష్కారం కోసం అవినీతి మయమైన రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌ను ప్రక్షాళన చేస్తామంటూ గొప్పలు చెబుతూ ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ రైతులకు కొత్త చిక్కులు తెచ్చి పెట్టిందని ఆరోపించారు. ధరణి ద్వారా కొత్త భూసమస్యలు తలెత్తి రైతులు మధ్య వివాదాలు, డబుల్ రిజిస్ట్రేషన్లు, ఘర్షణలు, ఆత్మహత్యలు, హత్యలకు దారితీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్ లోపాల పుట్టగా తయారైందని, దాదాపు 14 లక్షల మంది అసైన్డ్ భూముల లబ్ధిదారులు మెజార్టీ రైతులు దీనివల్ల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డేటా ఎంట్రీ తప్పులతో పాత ఓనర్లు తెరపైకి వస్తున్నారని, మ్యుటేషన్ కాని భూములకు డబుల్ రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నాయని, ఇదే అదనుగా అనేక మంది అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. అసలైన రైతులు తమకు ఉన్న భూమిపై రైతు బంధు కూడా పొందలేకపోతున్నారని అన్నారు. సమగ్ర సర్వే పేరుతో గతంలో ప్రభుత్వం నిర్వహించిన సర్వేకూడా బూటకం అని ధరణి పోర్టల్ ద్వారా తెలుస్తోందని అన్నారు. ఇది కేవలం మీ అక్రమ భూములను సక్రమం చేసుకోవటానికి వేసిన ఎత్తుగడ మాత్రమేనని విమర్శించారు. 1986కు ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆస్తిపాస్తులు ఎంత ఈరోజు ఎంత అనే విషయం ప్రజలకు తెలియాలని డిమాండ్ చేశారు. ముందు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు ఉన్న భూములను ధరణి పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుని ప్రజలకు మార్గదర్శకంగా నిలబడాలని, లేనిపక్షం రెవెన్యూ కార్యాలయాన్ని, ఎంఆర్ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి పి.బాలరాజ్‌గౌడ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, జోగిందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ పేరు మార్పుపై నేతల సంబురాలు



టిఆర్ఎస్ బిఆర్ఎస్‌గా మార్పుపై స్వీట్లు పంచి సంబరాలు చేసుకుంటున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు.

**ఉప్పల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సమితి పేరు భారత రాష్ట్ర సమితిగా ఆమోదిస్తూ కేంద్ర ఎన్నికల సంఘంనుంచి పార్టీ అధినేత కేసీఆర్‌కు అధికారికంగా లేఖ అందడంతో శుక్రవారం హబ్సిగూడలోని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి నివాసంవద్ద నాయకులు, కార్యకర్తలు పటాసులు కాల్చి, సీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. రానున్న రోజుల్లో బి.ఆర్.ఎస్ దేశ రాజకీయాల్లో సంచనాలు సృష్టించబోతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధనపాల్‌రెడ్డి, గుందారపు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జనంపల్లి వెంకటేశ్వరరెడ్డి, గద్దం రవికుమార్, గరిక సుధాకర్, డివిజన్ అధ్యక్షులు పల్లె నరసింగరావు, ఎండి ముస్తాక్, వేముల సంతోష్‌రెడ్డి, కంచర్ల సోమిరెడ్డి, నందికంటి శివ, మస్కు సుధాకర్, జోన్ల ప్రభాకర్ రెడ్డి, అనితరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి : మధుసూదన్



విద్యార్థులను అభినందిస్తున్న డీన్ జయలక్ష్మి

**మలక్‌పేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని దిల్‌సుక్ నగర్ ఐడియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ ప్రిన్సిపల్ మధుసూదన్, డీన్ జయలక్ష్మిలు పేర్కొన్నారు. కళాశాలకు చెందిన కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేవ్స్ -2022 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతోపాటు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భాగ్యలక్ష్మి, ఆరతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చి సోనియా రుణం తీర్చుకోవాలి



రక్తదానం శిబిరం ప్రారంభించిన శివసేనారెడ్డి, పారిజాత

**సరూర్‌నగర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిలు పిలుపునిచ్చారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ తిరుమలనగర్‌లో శుక్రవారం నియోజకవర్గ యువజనకాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోనియాగాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఆ తర్వాత యువకుల రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర కలలను సాకారం చేసిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందని అన్నారు. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణలో పునరావృతం అవుతాయన్నారు. కాగా రక్తదానం శిబిరంలో పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, సుభాన్‌యాదవ్‌లతో పాటు పలువురు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, భాగ్యనగర్ సొసైటీ వైస్‌ఛైర్మన్ బంగారు బాబు, కార్పొరేటర్లు ఎర్ర మహేశ్వరి జైహింద్, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, బండారి మనోహర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్‌లతో పాటు అమృతానాయుడు, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, చిగిరింత దయాసాగర్‌రెడ్డి, పెద్దబావి మధుకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, మహిళా కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నాయి.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : చెకొలేకార్ శ్రీనివాస్



బదిర విద్యార్థులకు పండ్ల పంపిణీ చేస్తున్న చెకొలేకార్ శ్రీనివాస్

**మలక్‌పేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని టిపిసిసి అధికార ప్రతినిధి చెకొలేకార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. సోనియా జన్మదినాన్ని పురస్కరించుకుని మలక్‌పేటలోని బదిరుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో చెకొలేకార్ ఆధ్వర్యంలో బదిర విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంకోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసు_ందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, తాజుద్దీన్, కమల్, రాజేష్, రాజ్‌రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహా నాయకుడికి ఇదేనా గౌరవం



ఎక్కడపడితే అక్కడ చెత్త వేయవద్దని ఎన్ని సూచనలు చేసిన పట్టించుకోకుండ చివరకు మహా నాయకుడి విగ్రహాన్ని కూడా వదలలేదు. సరూర్‌నగర్ డివిజన్‌లోని బొల్ల కాంప్లెక్స్ వద్ద మహాత్మాపూలే విగ్రహం పక్కనే ఓ దుకాణం ఏర్పాటు చేసి విగ్రహం చుట్టూ చెత్తాచెదారం నింపుతున్నాడు. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, బహుశా అధికారుల అండదండలతోనే నిర్వాకుడిలా చేస్తున్నాడని విగ్రహం ఏర్పాటుచేసిన ఆకుల అరవింద్‌కుమార్ ఆరోపించారు.
(ఎల్.బి.నగర్, ప్రభాతవార్త)

## భగవంతుడి ధ్యానంతో మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే ఈటెల



అయ్యప్ప పూజ సందర్భంగా మాట్లాడుతున్న ఈటెల రాజేందర్

**హయత్‌నగర్, డిసెంబరు 9 ప్రభాతవార్తః** హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం జీవన్‌రెడ్డిస్వగృహంలో శుక్రవారం అయ్యప్ప స్వామి మహాపడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, జాతీయ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల సంస్థ సభ్యులు పేరాల శేఖర్‌రావు, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ వేద భూమిగా పిలువబడే భారతదేశం ధర్మాన్ని, న్యాయాన్ని విశ్వానికి చూపేందుకు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. దేశంలో సంపద పెరిగింది కానీ మానవ సంబంధాలు తగ్గిపోతున్నాయన్నారు. ఎంత సంపదఉన్నా పదవులు ఉన్నా మనిషికి సుఖశాంతులు లేకుండా పోతున్నాయని తెలిపారు. పవిత్రత, ధర్మంతో భగవంతుడిని ధ్యానం చేయడంద్వారా మానసిక ప్రశాంతతను పొందాలన్నారు. సమాజం చల్లగా ఉంటే రాజకీయ నాయకులు ఒత్తిడి లేకుండా ఉంటారన్నారు. కార్యక్రమంలో నాయకులు కళ్లెం రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బైక్‌పై నుంచి పడిపోయిన నగదు బాధితుడికి అప్పగింత



అవినాష్‌కు నగదును అందిస్తున్న ఇన్‌స్పెక్టర్

**హయత్‌నగర్, డిసెంబరు 9 ప్రభాతవార్తః** బైక్‌పై వెళ్తుండగా కిందపడిపోయిన 7 లక్షల రూపాయల నగదును హయత్ నగర్ పోలీసులు బాధితుడికి తిరిగి అప్పగించారు. పోలీసుల కథనం ప్రకారం అలియాబాద్‌కు చెందిన మీరంపల్లి అవినాష్ గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో హయత్ నగర్ ఎల్లారెడ్డికాలనీకి చెందిన ప్రమోద్‌రెడ్డినుంచి 32 లక్షల రూపాయలు తీసుకుని సంచిలోపెట్టుకుని తన బైక్‌పై రాగన్నగూడ వెళ్తున్నాడు. మార్గ మధ్యలో జీ స్కూల్ సమీపంలో సంచిలోనుంచి ఒక పార్సిల్ కవర్ కిందపడిపోయింది. బైక్‌పై వెళ్తున్న అవినాష్‌కు అటుగా వెళ్తున్న మహిళ సంచిలోంచి కవర్ పడిపోయిన విషయాన్ని చెప్పింది. కొంతదూరం వెళ్లిన అవినాష్ వెనక్కు వచ్చి వెతికినా నగదు కవర్ కన్పించలేదు. సంచిలో పరిశీలించగా 7 లక్షల రూపాయల నగదు పార్సిల్ కవర్ పడిపోయినట్లుగా గుర్తించాడు. ఈమేరకు అతను వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు క్రైం టీంను అప్రమత్తం చేశాడు. వారు సీసీపుటేజీ ఇతర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి బండారి లక్షణ్ నుంచి నగదును తీసుకుని బాధితుడికి సదరు నగదును ఇన్‌స్పెక్టర్ అందించారు. నగదు కవర్ తనకు రోడ్డు పక్కన దొరికనట్లు లక్ష్మణ్ వివరించారు.

## రైతుల భూములను హెచ్ఎండిఏకు అప్పగిస్తే ఉద్యమాలు చేస్తాం



వినతి పత్రం ఇస్తున్న ప్రజా సంఘాల నాయకురాలు ఝాన్సీ

**సరూర్‌నగర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని కుర్మల్‌గూడ సర్వే నెంబర్ 80/58లో నున్న 11.02 ఎకరాల భూమిని హెచ్ఎండిఏకు అప్పగిస్తే వామపక్ష కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి, ఎఐసిటియు రాష్ట్రకమిటీ సభ్యురాలు రావుల ఝాన్సీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భూములను హెచ్ఎండిఏకు ధారాదత్తం చేయవద్దని కోరుతూ శుక్రవారం ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి బొద్రమోని పురుషోత్తం ఆధ్వర్యంలో ఆమె బాలాపూర్ ఎమ్మార్వో కార్యాలయంలో ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుర్మల్‌గూడ రైతులు సాగు చేసుకుంటున్న సదరు భూమిని ప్రైవేటు వ్యక్తులైన కొందరు బడా బాబులు, హెచ్ఎండిఏ వారు తీసుకోవాలని చూస్తున్నారనీ అట్టి ప్రయతా_్నలను ఎంసిపిఐయు అడ్డుకుంటుందని స్పష్టం చేశారు. సదరు భూమిని సాగు చేస్తున్న రైతులకు న్యాయం చేయడంతో పాటు పేదలకు పట్టాలివ్వాలని అదే విధంగా ఎంసిపిఐయు భవనం కోసం 500 గజాల స్థలాన్ని కేటాయించాలని ఆమె కోరారు.

## అన్ని రంగాలలో మహిళా శక్తిని చాటాలి: మిస్‌వరల్డ్ ఎస్మా వోలోడేర్



పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ మిస్‌వరల్డ్ ఎస్మా వోలోడేర్

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మహిళలు అని రంగాలలో దృష్టి సారించి మహిళా శక్తిని చాటాలని మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా 2017 ఎస్మా వోలోడేర్ పేర్కొన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న వ్యాధులపై కొత్తపేటలోని మాతృ హాస్పిటల్, పారమిత హాస్పిటల్స్ సంయుక్తంగా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా మిస్‌వరల్డ్ ఆస్ట్రేలియా 2017 ఎస్మా వోలోడేర్ ముఖ్యఅతిథిగా హాజరై చికిత్స పొందుతున్న మహిళలకు పండ్లను పంపిణీ చేశారు. మహిళలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రారంభ దశలోనే క్యాన్సర్, థైరాయిడ్, బిపి, షుగర్ తదితర వ్యాధులను గుర్తించడంవల్ల చికిత్స సులభంగా అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని ఉమెన్ క్యాంపెనింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పారమిత చిల్డ్రన్స్ హాస్పిటల్, మాతృ ఉమెన్ హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ ధనరాజ్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సతీష్, డాక్టర్ భాస్కర్, శ్రీరామ్ తెలిపారు. గైనకాలజిస్టు డాక్టర్ అనురాధ, డాక్టర్ ఆలేఖ్యతో వైద్య సేవలు అందిస్తున్నట్లు హాస్పిటల్ డైరెక్టర్లు తెలిపారు.

## అబ్బురపరిచిన భాష్యం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** ఆర్కెపురం భాష్యం హైస్కూల్ సీనియర్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేశాయి. శుక్రవారం కొత్తపేటలోని శ్రీ పద్మావతి శ్రీనివాస కళ్యాణం మండపంలో వెస్టర్న్ డాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్ఈఓ అంకమ్మ రావు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పోటీలలో జూనియర్ విభాగంలో 2నృత్య ప్రదర్శనలు, సీనియర్ విభాగంలో 2 జోనల్ విభాగానికి ఎంపికయ్యాయి. మహిళల ప్రాధాన్యత, వైద్యం, పోలీసులు, మున్సిపాలిట, బాలికల సంరక్షణ, రక్షణ ఆవశ్యతకు సంబంధించిన నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంకమ్మరావు మాట్లాడుతూ విద్యార్థుల వికాసానికి సాంస్కృతిక కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. విద్యార్థి దశ నుంచే అన్ని విషయాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు: శ్రీపాల్‌రెడ్డి



శ్రీపాల్‌రెడ్డికి రక్తదాన పత్రాన్ని రేవంత్‌రెడ్డి

**సైదాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలను చంపాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకంచేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. అనంతరం బోయిన్‌పల్లిలో గాంధీ ట్రస్టు ఆధ్వర యంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన రక్తదాన శిబిరంలో శ్రీపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మతీన్, నారాయణ, సునీల్, సారయ్య, శివ, నరేందర్ గౌడ్, ఉమేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



షాపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

**వనస్థలిపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు పథకం చారిత్రాత్మక నిర్ణయమని ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ పథకంలో భాగంగా హస్తినపురం డివిజన్ నందనవనంకు చెందిన అనిత దళితబంధు పథకం క్రింద ఎమ్మెల్యే కార్యాలయంలో వివరాలు నమోదుచేయడంతో 10లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ప్రభుత్వం అందజేసింది. ఈ సందర్భంగా వారు బోటిక్ అండ్ సారీస్ పెట్టుకున్నారు. ఈ షాపును ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ అభివృద్ధిని తామే నిర్వహించుకునే దిశగా చైతన్యమై, ఉత్పత్తిలో భాగస్వాములైన నాడే దళితుల సాధికారతకు నిజమైన అర్థం లభిస్తుందన్న ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ పథకానికి రూపకల్పన చేసిందన్నారు. ఎస్సీలను వ్యాపారులుగా తయారు చేయుటలో బిజినెస్ కల్పించి ఆర్థికాభివృద్ధి సాధించడానికి అధికారులు ఆలోచన చేయాలని పేర్కొన్నారు. ఎంపిక చేసిన లబ్దిదారులకు 9 లక్షల 90వేలు చెల్లించి, మిగిలిన 10 వేలకు ప్రభుత్వ వాటాగా 10 వేలు కలిపి దళిత రక్షణ నిధి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దురదృష్టవశాత్తు మరణించిన లబ్దిదారుల కుటుంబాలను ఆదుకునేందుకు ఈ నిధి ఒక ఇన్సూరెన్సు వలే ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ చైర్మన్ ఈశ్వరమ్మయాదవ్, హస్తినపురం డివిజన్ తెరాస అధ్యక్షులు సత్యంచారి, సీనియర్ నాయకులు దేరంగుల కృష్ణ, శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌నాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, ఉదయ్‌రెడ్డి, శివారెడ్డి, గోపి మధు, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పురుగుల అన్నం పెడతారా?: బొక్క నర్సింహారెడ్డి



విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలిస్తున్న నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** మీర్‌పేట్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పురుగుల అన్నం పెట్టడం దారుణమని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పురుగుల అన్నం వండి పెడుతున్న వైనంపై విద్యార్థిని పిఎస్‌లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో స్పందించిన బిజెపి నాయకులు శుక్రవారం పాఠశాలను సందర్శించారు. కార్పొరేటర్ పసునూరి బిక్షపతిచారి ఆధ్వర్యంలో బొక్క నర్సింహారెడ్డి మీర్‌పేట్ కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, మహిళామోర్చా అధ్యక్షురాలు సుజాత గౌడ్, జిల్లా పార్టీ కార్యదర్శి అనిత, కోడూరు సోమేశ్వర్, కార్పొరేటర్లు పెండ్యాల నర్సింహ, కీసర హరినాథ్‌రెడ్డి, భీమ్ రాజ్, కీసర జమునా కృష్ణారెడ్డి తదితరులతో కలిసి పాఠశాలను సందర్శించి విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారనడానికి మీర్‌పేట్ పాఠశాలలో పురుగుల అన్నమే నిదర్శనమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించకపోతే బిజెపి ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోపినాథ్, బొజ్జ పరమేష్, విక్కి సాగర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా: రాంరెడ్డి



రక్తదానం చేస్తున్న రాంరెడ్డి

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజల దశాబ్దాలకాలంపాటు ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ నెరవేర్చారని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి పేర్కొన్నారు. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరంలో రాంరెడ్డి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి చెందిన సుమారు 130మంది కాంగ్రెస్ కార్యకర్తలు రక్తదానం చేశారని తెలిపారు. రక్తదానం చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

## ఆరోగ్యం మానవ హక్కు - ఆరోగ్యం మానవ అవసరం : సీనియర్ సివిల్ జడ్జి మురళీమోహన్



విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి మురళీమోహన్, ఎస్ఐ జయంత్ తదితరులు

**మలక్‌పేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** ఆరోగ్యం మానవ హక్కు - ఆరోగ్యం మానవ అవసరం అని సీనియర్ సివిల్ జడ్జి, సిటీ సివిల్ కోర్టు లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి మురళీమోహన్ పేర్కొన్నారు. మూసారాంబాగ్‌లోని అవంతి పిజి కళాశాలలో విద్యార్థులకు హ్యూమన్ రైట్స్, యాంటి ర్యాగింగ్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మీరు ప్రపంచంలో, మీ పాఠశాలలో చూడాలనుకుంటున్న మార్పు మీ తోనే మొదలవుతుందన్నారు. మలక్‌పేట ఎస్ఐ జయంత్ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని, ర్యాగింగ్‌కు పాల్పడితే 6 నెలలవరకు శిక్ష పడుతుందన్నారు. ర్యాగింగ్ వలన కలిగే అనర్థాలు, పోలీస్ శాఖ ప్రజలరక్షణకోసం తీసుకువచ్చిన సాంకేతిక పరిజ్ఞానం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అప్పారావు, ఎంబిఎ, ఎంసిఎ విభాగాధిపతులు డాక్టర్ రేణుక, నవీన్‌కుమార్, ఇంఛార్జి మోహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోనియా జన్మదినం సందర్భంగా మెగా రక్త దాన శిబిరం



రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** సోనియాగాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్ సమక్షంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి విచ్చేసి మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో ఉప్పల్ నియోజకవర్గం ఏ -బ్లాక్ అధ్యక్షుడు మందుముల పరమేశ్వర్ రెడ్డితో పాటు రక్తదానం చేసిన ఆర్ఎల్ఆర్ టీం సభ్యుల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారికి సర్టిఫికేట్లను అందజేశారు. రక్తదానం ఒకరి ప్రాణదానం అవుతుందని రాగిడి లక్ష్మారెడ్డి కొనియాడారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి వినోద్‌ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు యాదగిరి, మేడల మల్లికార్జునగౌడ్, గణేష్‌నాయక్, వంజరి సంతోష్, షబ్బీర్ అలీ, హెచ్ఆర్ మోహన్, నరేష్, భానుగౌడ్, ఎండి రిజ్వాన్, చందుయాదవ్, రాజు, కరిపె మల్లికార్జున్, శ్రావణ్, శ్రీకాంత్ నాయక్, గొల్లూరి ప్రభాకర్, రాకేష్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి : డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్



పనుల గురించి తెలుసుకుంటున్న పద్మారావుగౌడ్

**తార్నాక, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఆయా ప్రాంతాల్లో కొనసాగుతున్న వివిధ ప్రాజెక్టుపనుల్లో నాణ్యతప్రమాణాలు పాటించి,పనుల్లో వేగం పెంచాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ అధికారులను ఆదేశించారు. లాలాపేట్‌లోని జిహెచ్ఎంసీ గ్రౌండ్‌లో రూ. 6 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్, మరో రూ. 6 కోట్లతో ఫంక్షన్ హాల్ నిర్మాణం పనులను ఆయన అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదేవిదంగా అడ్డగుట్టలో నిర్మిస్తున్న మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ పనులను తనిఖీ చేశారు. నిర్మాణం పనుల్లో రాజీ పడరాదని అధికారులకు పద్మారావుగౌడ్ ఆదేశించారు. నిధుల కొరత లేదని అవసరమైతే మరిన్ని నిధులు అందజేసి అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టేలా చూస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## విశ్వనగరంగా హైద్రాబాద్: రఘుమారెడ్డి



బహిరంగ సభకు తరలివెళ్తున్న నల్ల రఘుమారెడ్డి తదితరులు

**సైదాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** హైద్రాబాద్‌ను సిఎం కెసిఆర్ విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్నారని చంపాపేట డివిజన్ టిఆర్ఎస్‌నాయకులు నల్ల రఘుమారెడ్డి అన్నారు. ఎయిర్ పోర్ట్ మెట్రో ప్రారంభోత్సవం సందర్భంగా అప్పా జంక్షన్ వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభకు చంపాపేట నుండి రఘుమారెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించనున్న ఎయిర్ పోర్టు మెట్రో నగర ఖ్యాతిని మరింత ఇనుమడింప చేయనుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వర్, మహిళా అధ్యక్షురాలు రోజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్‌లో సిపిఐ కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభించిన సిపిఐ నాయకులు

**తుర్కయంజాల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తుర్కయంజాల్ మున్సిపాలిటీ కార్యాలయాన్ని (కమ్మగూడ పరిధిలో) సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కావలి నరసింహ, ఒరుగంటి యాదయ్యలతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ కార్యాలయం ప్రజల సమస్యల పరిష్కారానికి కేంద్రంగా పనిచేయాలని అన్నారు. పార్టీకార్యాలయం ద్వారా ప్రజా సమస్యలతో పాటు ఉద్యమాలకు కేంద్రంగా నడపాలని మున్సిపాలిటీలో నెలకొన్న ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రజా ఉద్యమాలకు పదును పెట్టాలన్నారు. ఈనెల 20వ తేదీన ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ సిపిఐ కార్యదర్శి జి. క్రాంతికుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లాఅధ్యక్షుడు పి.శివకుమార్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి వెంకన్న, బిటిసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్, నాయకులు భరత్‌బాబు, దుబ్బ యాదయ్య, సుందరమ్మ, వట్టి విజయ, లింగమ్మ, యాదమ్మ ఎఐఎస్ఎఫ్ నాయకులు పల్లపు శివకుమార్, ప్రవీణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్‌లో ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు

**సరూర్‌నగర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సామిడి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సోనియా గాంధీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బాలాపూర్ చౌరస్తాలో సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేకును కట్ చేసి ప్రజలకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానిచ్చిన దేవత సోనియా గాంధీ అని కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి కొచ్చి ప్రజలు ఆమె రుణం తీర్చుకోవాలని గోపాల్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోర్‌వెల్స్‌కు మరమ్మత్తులు చేపడుతాం: కార్పొరేటర్ అరుణ



బోర్‌వెల్ మరమ్మత్తు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ అరుణ

**సైదాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్‌లో పనిచేయని బోర్‌వెల్స్‌కు మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తీసుకువస్తున్నామని కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లోని మెస్కో హౌజ్, హరిజనబస్తీ తదితర ప్రాంతాలలో బోర్‌వెల్స్ మరమ్మత్తు పనులను పరిశీలించిన అనంతర ం కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో మౌళిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చందు తదితరులు పాల్గొన్నారు.